### అడల్ట్స్ ఓన్లీ కథ

# బహుమతి

## పెన్మెత్స శ్రీకాంత్ రాజు

''విషెస్ చెప్పటమేనా! బహుమతి ఏమీ లేదా?!...'' కొంటెగా అడిగాడు నవీన్.

''నీ పుట్టిన రోజని... నీకు ఇష్టమైన పిండి వంటలన్నీ చేస్తోంది మా అమ్మ. అవి తయారవ్వగానే తెచ్చిస్తానులే బావా...'' నవ్వుతూ అంది నందిని.

''పరువంలో ఉన్న ఇరవై మూడేళ్ళ యువకుడికి... పద్దెనిమిదేళ్ళ మరదలు... అందునా కాబోయే భార్య ఇవ్వవలసిన బహుమతి... స్వీటు కాదు... స్వీట్ కిసెస్...'' అతను అన్నాడు.

''అలాంటివాటికి ఇంకా చాలా టైముంది. ఇప్పటికి స్వీట్లతో సరిపెట్టుకో...''

''కనీసం విషెస్ చెప్పేటప్పుడు షేక్ హేండ్ అయినా ఇవ్వొచ్చుగా... మరీ అంటరానివాడిలా ట్రీట్ చేస్తున్నావు...''

''ఛ... ఛ... అవేం మాటలు...'' అంటూ చెయ్యి చాచింది నందిని. మల్లెచెండులాంటి ఆమె సుకుమారమైన చెయ్యి... అతని బలమైన చేతిలో ఇమిడిపోయింది. ఆమె స్పర్శను అనుభవిస్తూ అతని కళ్ళు అరమోడ్పులయ్యాయి. నులివెచ్చని అతని శరీరం నుండి ఆమెలోకి ఏదో కరెంటు ప్రసరిస్తున్న ఫీలింగ్. అతనా చెయ్యిని తమకంగా పెదవుల దగ్గరకు చేర్చుకోబోతుండగా చప్పున చెయ్యి వెనక్కి లాగేసుకుంది నందిని.

''అందుకే మరి... వద్దనేది. నువ్వు క్క-డితో ఆగవని నాకు తెల్సు! అది సర్లేకాని రేపు వెళ్ళిపోవాలా?!..'' టాపిక్ డైవర్ట్ చేస్తూ అంది నందిని.

''వెళ్ళాలిగా...'' నవ్వేడతను. అతను ఇండియన్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో సైనికుడిగా పని చేస్తున్నాడు.


''మళ్ళీ ఎప్పుడొస్తావు?!..''

''ఏడెనిమిది నెలలు పడుతుందేమో?!..''

''బావా నీకు నేనెప్పుడైనా గుర్తొస్తానా?!..'' అంది నందిని తలవాల్చుకుని.

''అసలు మర్చిపోతేగా...''

నందినికి గర్వంగా అన్పించింది. మేనత్త కొడుకు, కాబోయే భర్త అయిన నవీన్ నోటినుండి అలాంటి మాటలు విన్నప్పుడల్లా ఆమెకి చెప్పలేనంత సంతోషంగా అన్పిస్తుంది.



''బావా... యుద్ధం జరిగేటప్పుడు మీకు ఆహారం బదులుగా కెలోరీలు ఎక్కువ ఉండి... శక్తినిచ్చే చాక్లెట్లు ఇస్తారట నిజమేనా?! అవి తింటే నిజంగా ఆకలివెయ్యదా...''

''వెయ్యదు... నీరసం కూడా రాదు... ఎనర్జిటిక్‌గా అన్పిస్తుంది...''

''మళ్ళీ ఈసారి వచ్చినపుడు నాకు ఒకటి తీసుకురా అలాంటి చాక్లెట్. ఇప్పుడెళ్ళి చాలా నెలల వరకూ రావు అనుకుంటే నాకు ఎంతో బెంగగా ఉంది. పెళ్ళి చేసుకోవచ్చు కదా! మనిద్దరం కలిసుండొచ్చు...''

''వద్దు! రెండేళ్ళల్లో నాకు ప్రమోషన్ వస్తుంది. అప్పుడు హెడ్ క్వార్టర్స్‌లో ఉండొచ్చు. ఫేమిలి పెట్టుకోవటానికి అప్పుడయితే ఇబ్బంది ఉండదు... పెళ్ళికి చాలా కంగారు పడుతున్నావు! ఒక చిన్న ముద్దుకైనా ఒప్పుకోవు కాని...'' ఆమె వైపు ఒరుగుతూ అన్నాడు నవీన్.

''నువ్వు తలస్నానం చేసి రెడీ అవ్వు. అత్తయ్య నిన్ను గుళ్ళకి గోపురా

లకి త్రిప్పుతుందీ రోజు...'' అంది ఆమె అతనికి దూరంగా జరుగుతూ...

''నువ్వు తలంటుతావా?!...'' ఆశగా అడిగేడు నవీన్.

''అబ్బా... ఆశ...'' తన ఇంటివైపు నడిచింది నందిని బుగ్గలు ఎర్రబడగా...''

★ ★ ★

''మావయ్యా... బావేడీ?!...'' తను తెచ్చిన స్వీటు బాక్స్‌లను టేబుల్ మీద పెడుతూ అడిగింది నందిని.

''మీ అత్తయ్య, బావ గుడికి వెళ్ళారు. నేను బయటకు వెళుతున్నాను. నువ్వుండు ఇక్కడ. ఒకవేళ వెళిపోదామనుకుంటే తాళం వేసి పట్టుకెళ్ళు'' అని చెప్పి నవీన్ తండ్రి ఇంట్లోనుండి నిష్క్రమించాడు. హాల్లో కూర్చుని టీ.వి. పెట్టుకుంది నందిని.

నవీన్ గదిలోనుండి కన్పిస్తున్న పెట్టెని, సామాన్లని చూసి...బావ రేపటి ప్రయాణానికి అన్నీ సర్దేసుకున్నట్టున్నాడు... అనుకుంది. ఓసారి చూద్దాం... అనుకుంటూ అతని గదిలోకి వెళ్ళింది.

అతని గది నీట్‌గా సర్ది ఉంది. ఓ ప్రక్కన పెద్ద సూట్‌కేస్, దాని ప్రక్కన చిన్న నల్ల రంగు బ్యాగ్, బ్యాగ్ జిప్ పూర్తిగా వేసి లేదు. లోపలి వస్తువులు పాక్షికంగా కన్పిస్తున్నాయి.

కాసేపాగదిలో గడిపి హాల్లోకి వచ్చేసింది నందిని.

ఓ అరగంట తర్వాత నవీన్, అతని తల్లి గుడి నుండి వచ్చారు.

''ఏం కోరుకున్నావు అత్తయ్య... దేవుడిని?!'' అడిగింది నందిని.

''మీ ఇద్దరికి త్వరగా కళ్యాణ ఘడియలు రావాలని కోరుకున్నానే కోడలా... అవునూ మీ అమ్మ ఇన్ని పిండివంటలు పంపిందేమిటి?! ఇక నేను వంట చేయనక్కర్లేదనుకుంటా...'' అంటూ వంటగదిలోకి వెళ్ళిందావిడ.

''ఏం బావా? మధ్యాహ్నం మీ ఫ్రెండ్స్‌తో ఏదైనా ప్రోగ్రాముందా?! లేక ఫ్రీయేనా?!...''

''ఫ్రీయే... ఏం... నువ్వేమయినా ప్రోగ్రాం పెడతావా?!...''

''పొలంలో సీమచింతకాయలు విరగ్గాసేయట. పొలానికెళ్ళి కూడా చాలా నెలలైపోయింది... నువ్వొస్తానంటే వెళ్దాం!...''.

''నువ్వొస్తానంటే... నేను రానంటానా?!...'' నవ్వేడు నవీన్.

★ ★ ★

పొలం పనులు లేని రోజులవటంతో పచ్చటిపొలాలు నిర్మానుష్యంగా ఉన్నాయి. అప్పుడే రెక్కలొచ్చిన పక్షుల్లా నందిని, నవీన్ చేలగట్లవెంట పరుగులు తీశారు. చెరుకు గెడలు విరుచుకుని తిన్నారు. వేరుశనగ సీమచింతకాయలు కోసాడు నవీన్... పండి పగిలిన ఆ కాయల్ని ఇష్టంగా తిన్నారిద్దరూ. గేలంతో చెరువులో చేపలు పట్టసాగారు.

''నేనే ఎక్కువ చేపలు పట్టాను. నా గేలానికి ఈ చేప తప్ప ఏ చేపయినా చిక్కుతుంది...'' కొంటెగా అన్నాడు నవీన్.

''నన్ను చేపంటావా?!...'' చెరువులో నీళ్ళు దోసిట్లో తీసి అతని మీద పోసింది.

''నన్ను తడుపుతావా?! ఉండు నీ పని చెప్తా...'' పట్టుకోబోయాడు నవీన్. అందకుండా పరుగుతీసింది నందిని. సైన్యంలో పని చేస్తూ ప్రతి నిత్యం కసరత్తుతో రాటుదేలిన అతనితో పరుగెత్తటం ఆమె వల్ల కాలేదు. నాలుగు నిమిషాల్లో అతనికి దొరికిపోయింది. తన బలమైన బాహువుల మధ్య ఆమెని బంధించేసి... ''ఇప్పుడెక్కడికి వెళతావు?!...'' అన్నాడు ఆమె చెవిలో గుసగుసగా...

అంత దగ్గరగా అతన్ని చూడగానే ఆమె సిగ్గుల మొగ్గయింది. కందిన ఆమె బుగ్గలపై అతను పెదవులాన్చాడు. ఆమె మోము ముద్దుల వేడికి మరింత ఎర్రబడింది.

అరటిపళ్ళగెలలా ఆమెని భుజాన వేసుకుని మేరునగధీరుడిలా అక్కడే ఉన్న పశువుల కొట్టంలోకి తీసుకెళ్ళాడు.

నందిని ప్రతిఘటిస్తోంది. కాని అది అతన్ని మరింత రెచ్చగొట్టేలా ఉంది. ఆమె మీద తనకేదో హక్కున్నట్టు రెచ్చిరేగుతున్నాడు నవీన్.

మొగలిపువ్వులా శరీరం మీదకు యవ్వనం వచ్చి చేరిన దగ్గర్నుండి అతను ఆత్రంగా ఎదురు చూస్తున్న క్షణాలవి!

క్రమక్రమంగా అతని శరీరంలోని కండరాలన్నీ ఉక్కుముక్కలా మారిపోసాగాయి! నుదుట నిశ్శబ్దంగా పేరుకుంటున్న చమట చుక్కలు దేన్నో అందుకోవాలని... మరింత మరింతగా ఏదో పొందేయాలని... అతని తనువు ప్రకంపించసాగింది. నరాల్లో ప్రవహిస్తున్నది రక్తమో... లావానో అర్థం కావటం లేదతనికి. అరమోడ్పులవుతున్న కళ్ళముందు... ప్రత్యక్షమవుతున్న ఉల్కాపాతాలు!

శరీరంలోని ప్రతి కణం వెర్రి సుఖాన్ని ఇవ్వటానికే రూపొందించబడిందేమో అన్పిస్తోంది నవీన్‌కు. అసలా అనిర్వచనీయమైన అనుభూతిని శరీరం ఆనందిస్తోందో అతనికి అర్థం కాలేదు. కాలం క్రొవ్వొత్తిలా కరిగిపోసాగింది.

అలల తాకిడికి అలసిన ఒడ్డులా ఆమె- పోటు తర్వాత ప్రశాంతంగా మారిన సముద్రంలా అతను!

''ఓహ్... ఏమి అద్భుతమైన బహుమతి ఇచ్చావు నందిని... నా పుట్టిన

## చాక్లెట్‌ల సుందరి!

**చిరుతిళ్లు తినని వాళ్లు చాలావరకు వుండరనే చెప్పవచ్చు. సినిమా తారలు కూడా ఇందుకు భిన్నం కాదు. నమిత కూడా చిరుతిళ్లు బాగానే తింటుంది. ఏమాత్రం ఖాళీగా వున్నా ఆమె తినేవి ఏంటో తెలుసా? చాక్లెట్లు. ఆమె హ్యాండ్‌బ్యాగ్ నిండా ఎప్పుడూ బోల్డన్ని చాక్లెట్లు వుంటాయిట. షూటింగ్‌లో ఖాళీగా వున్న సమయంలో టకటకా వాటిని నమిలిపారేస్తుంటుందిట. అందుకేనన్న మాట నమితా మేడమ్ అంత 'స్లిమ్'గా వుంటారు.**



రోజుకు...'' గుసగుసగా అన్నాడామె చెవిలో...

శృంగారపు జడిలో సాక్షి-సోలిన ఆమె జవాబిచ్చే స్థితిలో లేదు.

కాసేపటికి వారి శరీరాలు స్వాధీనంలోకి వచ్చాయి.

''సారీ...'' అన్నాడు నవీన్. మాటైతే అన్నాడు కాని అతనిలో ఏదో తప్పు చేసానన్న ఫీలింగ్ లేదు. అతని ముఖంలోని కాంతి అతని మనసులోని ఆనందానికి దర్పణంలా ఉంది.

నందిని మాట్లాడలేదు. ఆమె ముఖం మామూలుగానే ఉంది.

''నువ్వేం ఫీలవటం లేదా?!...'' చిన్న ముద్దుకు కూడా ఒప్పుకోని నందిని ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకోవటం నవీన్‌కు ఆశ్చర్యాన్ని కలిగించింది.

''నువ్వు సంతోషంగా ఉన్నావా?!...'' ఎదురు ప్రశ్నించింది నందిని.

''చెప్పలేనంత...''

''సరే... ఇక నా గురించి ఆలోచించకు. నేనేం బాధపడడం లేదు. మన ఇద్దరం కాబోయే భార్యా భర్తలమే కదా!...'' తేలిగ్గా అంది నందిని.

★ ★ ★

''వెళ్లొస్తాను నందిని... నిన్న నా పుట్టిన రోజున నువ్విచ్చిన బహుమతి అమూల్యమైనది! అంత గొప్ప బహుమతి ఇచ్చిన నీకు ప్రతిగా ఏం చెయ్యగలను... నీ మెడలో తాళి కట్టడం తప్ప... ఆరోజు కోసం ఎదురుచూస్తూ ఉంటాను... బై...'' అన్నాడు నవీన్.

''బై బావా... ఆల్ ద బెస్ట్...'' చెప్పింది నందిని దిగులుగా.

''ఏంటంత డల్‌గా ఉన్నావు. నిన్న జరిగినదానికా...''

''కాదు బావా... నువ్వూరెళ్ళిపోతున్నావుగా... అందుకే...''

''ఛీ... ఏంటిది చిన్నపిల్లలా... త్వరగా వచ్చేస్తాలే...'' అన్నాడు నవీన్ ఆటో ఎక్కుతూ...

అతను ఎక్కిన ఆటో కనుమరుగయ్యేవరకూ చెయ్యి ఊపుతూనే ఉంది నందిని. తన గదిలోకి వెళ్ళి మంచం మీద పడుకుని... ''పిచ్చి బావా!... నిన్న జరిగింది యాదృచ్ఛికం అనుకుంటున్నావా?!...'' అనుకుంది. అప్రయత్నంగా ఆమెకు నిన్న ఉదయం జరిగిన సంఘటన గుర్తొచ్చింది.

అతని గదిలో ఓ ప్రక్కన పెద్ద సూట్‌కేస్. దాని ప్రక్కన చిన్న నల్లరంగు బ్యాగ్. బ్యాగ్ జిప్ పూర్తిగా వేసి లేదు. లోపలి వస్తువులు పాక్షికంగా కన్పిస్తున్నాయి.

ఆ బ్యాగ్‌లోని పసుపురంగు అట్ట ఉన్న పుస్తకం ఆమెని ఆకర్షించింది. అది డైరీ!

''బావా డైరీ వ్రాస్తాడా?!'' ఆశ్చర్యంగా అనుకుంటూ పేజీలు త్రిప్పింది. ఆరోజు వరకు అప్ టు డేట్‌గా వ్రాసి ఉంది. పరాయివాళ్ళ డైరీ చదవకూడదన్న సంస్కారంతో తీసిన చోటే పెట్టేసి... హాల్లోకి వచ్చేసింది.

టీ.వి. చూస్తోందన్న మాటే కాని ఆమె దృష్టంతా ఆ డైరీ మీదకే ఉంది. '' ఏం వ్రాసి ఉంటాడు. నా గురించి ఏమనుకుంటుంటాడు?! మెల్లగా లేచి వెళ్ళి ఆ డైరీని చేతుల్లోకి తీసుకుంది.

ఆ డైరీ చదువుతుంటే నవీన్‌కు దేశమంటే ఎంత ప్రేమో అర్థమైపోయింది. అతను తన బాధ్యతను, వృత్తిని ఎంతగా అభిమానిస్తున్నాడో అవగతమైయింది నందినికి. అతని తల్లితండ్రుల గూర్చి, స్నేహితుల గురించి అతను వ్రాసుకున్న చిన్న చిన్న కవితలు వాళ్ళ పట్ల అతనికున్న ఆపేక్షని తెలిపేలా ఉన్నాయి.

ఓ చోట అతను తన గురించి వ్రాసింది ఆసక్తిగా చదివింది నందిని. అతని మనసంతా తనే నిండి ఉందని అందులో మరొకరికి స్థానం లేదని అర్థమై నందిని మనసు సంతోషంతో నిండిపోయింది.

ఒక్కో పేజీ తిరగేస్తూ అతను వ్రాసింది చదువుతుంటే... ప్రాణాలొడ్డి దేశపు సరిహద్దులోని జవానులు ఎలా పోరాడతారో... ప్రాణాలను తృణప్రాయంగా భావించి కొండలపైకి ఎలా ఎగ్రబాకుతారో... మరణం అంచుల్లో, గడ్డకట్టే చలిలో అహోరాత్రాలు శ్రమిస్తూ... దేశాన్ని రక్షిస్తున్నారో... వాళ్ళు మనకందిస్తున్న స్వేచ్ఛ ఎంత విలువైనదో అర్థమై నందిని మనసు చలించిపోయింది.

ఓ పేజి దగ్గర నందిని భ్రుకుటి ముడివడింది. ఆమె కళ్ళు ఆ పేజీలోని అక్షరాల వెంట పరుగులు తీయసాగాయి...'' నిన్న నా స్నేహితుడు అమర్ చనిపోయాడు. ప్రత్యర్థుల తూటాలు అతని శరీరాన్ని జల్లెడ చేసాయి. అతనికి కేవలం పది అడుగుల దూరంలో సమయానికి ఓ బండరాయి అడ్డం ఉండడంతో దాని వెనుక నక్కడం వలన రక్షించబడ్డాను. లేకపోతే ఈ సరికి నా శరీరం మా ఊరికి పార్సిల్ అయ్యేది. అమర్ చనిపోతూ కూడా ''మేరా భారత్ మహాన్'' అని అరుస్తూ చనిపోయాడు. వీర మరణం అంటే అదే కాబోలు! నాకు ఆ చావుని చూస్తే భయం వేయలేదు. అలాంటి భయమే ఉంటే నేనీ ఉద్యోగానికే వచ్చేవాడిని కాదు. దేశరక్షణా బాధ్యతను భుజాలపై మోసే పౌరుడికి ప్రాణభయమా?! ఉండదు... ఉండకూడదు కూడా...

రేపు మళ్ళీ బోర్డరుకు వెళ్ళాలి. యుద్ధం లేని సమయాల్లో కూడా చొరబాటుదారులను నిరోధించడంలో చాలామంది సైనికులు ప్రాణాలు పోగొట్టుకుంటుంటారు. అలాంటి వార్తలు న్యూస్ పేపరు వరకు రావు. బోర్డరులో డ్యూటీకి వెళ్ళిన వాళ్ళు ఒక్కోసారి వెనక్కి తిరిగి రారు. ఎప్పుడైనా వెనక్కి తిరిగిరానివాళ్ళల్లో నేనూ ఉండొచ్చు... అందుకు నేను ఎప్పుడూ సిద్ధమే...

కాని ఈమధ్య చిన్న వెలితి పట్టి పీడిస్తోంది. ఇరవై మూడేళ్ళుగా ఈ భూమ్మీద జీవిస్తున్నాను. కోపం, బాధ, జాలి, దయా, సంతోషం లాంటి భావాలన్నింటిని అనుభవించాను. రకరకాల పదార్థాల రుచిని ఆస్వాదించాను. సువాసనలను ఆఘ్రాణించాను. సుందర ప్రకృతి దృశ్యాలను కన్నులారా గాంచాను. రకరకాల సుమధుర ధ్వనులను చెవులారా విన్నాను. కాని... ఆ సుఖం స్త్రీ, పురుషుడు కలిసి అనుభవించే ఆ అనుభవం, దాని తాలుకు అనుభూతులు నాకు అనుభవంలోకి రాలేదు. ఆ సంగమం ఎలా ఉంటుంది?! అనిర్వచనీయమంటూ కవులు వర్ణించే ఆ సుఖానుభూతిని ఒక్కసారి ఆస్వాదించాలనుంది. నా జీవితం దేశం కోసం అర్పించాల్సి వచ్చినా... జీవితాన్ని అసంపూర్ణంగా అనుభవించానన్న లోటూ ఉండదు.

కాని... నా మనసు నిండా నందినియే ఉంది! తను చాలా సాంప్రదాయబద్ధంగా పెరుగుతున్న అమ్మాయి. పెళ్ళికి ముందు శృంగారానికి అస్సలు ఒప్పుకోదు. ఇంకో రకంగా తీర్చుకునే ఉద్దేశ్యం నాకులేదు! కాబట్టి నా ఈ కోరిక ఇప్పుడిప్పుడే తీరే అవకాశమే లేదు...'' చదవటం పూర్తి చేసి డైరీని తీసిన చోటే పెట్టేసి హాల్లోకి వచ్చింది నందిని.

బావ అంతరంగం ఆ డైరీ ద్వారా తెలుసుకోవడం వలన... అతని మనసులోని ఆ వెలితిని తుడిచేసి... సైనికుడిగా ఉత్తేజితుణ్ణి చేసి మరో ఆలోచన లేకుండా కదనరంగంలో కదం త్రొక్కేలా చేయడం కోసమే... పొలానికి తీసుకెళ్ళి ఏకాంతానికి అనువైన పరిస్థితి కల్పించి... పరోక్షంగా రెచ్చగొట్టి... అతను కోరుకున్న రసానుభూతుల్ని పుట్టిన రోజు బహుమతిగా అందించింది తను.

తృప్తిగా నిట్టూర్చింది నందిని.

☆

